ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గరిష్ఠం 31.0
కనిష్ఠం 24.0



యాదాద్రి భువనగిరి
5
బుధవారం 2 అక్టోబరు 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

కులపెద్దల తీరుతో దంపతుల
ఆత్మహత్యాయత్నం
- ఏ కార్యక్రమానికీ రానివ్వడం లేదనే మనస్తాపం
- హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న దంపతులు

• 7లో..

రోప్‌వే నిర్మాణానికి భూ సేకరణ

- 20 మంది రైతుల నుంచి 1.10 ఎకరాలు
- 2013లో 2.30 ఎకరాలు సేకరించిన పర్యాటకశాఖ



రైతులతో మాట్లాడుతున్న పర్యాటకశాఖ అధికారులు

భువనగిరి టౌన్, అక్టోబరు 1: తెలంగాణలోనే మొట్టమొదటిగా భువనగిరి ఖిల్లాపైకి నిర్మిస్తున్న రోప్‌వే నిర్మాణానికి ఎకరం 10గుంటల ప్రైవేట్ స్థలాన్ని సేకరించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వాసిత రైతులతో సమావేశం నిర్వహించారు. సుమారు 20 మందికిపైగా పట్టాదారుల నుంచి సేకరించనున్న 1.10 ఎకరాల అలైన్మెంట్‌ను రైతులకు వివరించారు. భూమి కోల్పోతున్న రైతులకు నిబంధనల ప్రకారం న్యాయం చేస్తామని ఆర్డీవో అమరేందర్, పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ ఎం.ఉపేందర్‌రెడ్డి వివరించారు. రోప్‌వే నిర్మిస్తే తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. స్వదేశీదర్శన్ పథకానికి ఎంపికైన భువనగిరి ఖిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఈపాటికే నిధులు మంజూరు చేసిందని, భూసేకరణ పూర్తయిన వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి ప్రతిపాదిత పనులు చేపడతామన్నారు.

అయితే నష్టపరిహారం కోసం రైతులు చేసిన డిమాండ్లపై మరో సమావేశం నిర్వహించి అధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. కాగా రోప్‌వే క్యాంపుకోసం బైపాస్ రోడ్ వెంట 2013లో 2.30 ఎకరాల ప్రైవేట్ భూమిని సేకరించి అప్పట్లోనే నిర్వాసిత రైతులకు పర్యాటకశాఖ నష్టపరిహారం అందజేసింది. సమావేశంలో జిల్లా భూ సేకరణ అధికారి రామ్మూర్తి, గ్రామీణాభివృద్ధిశాఖ విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, పర్యాటకశాఖ ఏఈ రామకృష్ణ పాల్గొన్నారు.

బతుకమ్మ బతుకమ్మ
ఉయ్యాలో..

నేడు ఎంగిలిపువ్వు
బతుకమ్మ

- పాఠశాలలకు నేటి నుంచి సెలవులు
- కిక్కిరిసిన బస్టాండ్లు
- మార్కెట్‌లో పూల సందడి

తెలంగాణ సంస్కృతికి ప్రతి రూపంగా నిలిచే బతుకమ్మ వేడుకలు బుధవారం ప్రారంభంకానున్నాయి. ప్రకృతిని దేవతగా కొలుస్తూ సాగే ఈ వేడుకలు మహాలయ అమావాస్య నాడు ప్రారంభమై తొమ్మిది రోజులు కొనసాగనున్నాయి. గౌరమ్మను ఒక్కోరోజు ఒక్కో పేరుతో తీరొక్క పూలతో పూజించి మహిళలు బతుకమ్మల చుట్టూ ఆడిపాడనున్నారు. బతుకమ్మ సందర్భంగా మంగళవారం పట్టణంలో ప్రజలు పూల కొనుగోళ్లతో సందడి చేశారు. అదేవిధంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. అందుకు భక్తులు జిల్లా వ్యాప్తంగా మండపాలను సిద్ధం చేశారు. అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేయనున్నారు. ఈనెల 2 నుంచి 14వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. దీంతో మంగళవారం ఆయా పాఠశాలల్లో విద్యార్థినులు బతుకమ్మ ఆడి సంబరాలు చేసి ఇంటి బాటపట్టారు. దీంతో బస్టాండ్, ముఖ్య కూడళ్లలో రద్దీ కనిపించింది. బుధవారం ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు ఉండటంతో మహిళలు పుట్టింటికి పయనమయ్యారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆర్టీసీ అధికారులు వివిధ రూట్లలో అదనంగా బస్సులు నడిపారు. బస్సులన్నీ కిక్కిరిసి నడిచాయి.





భువనగిరిలో బతుకమ్మలతో విద్యార్థినులు





భువనగిరి బస్టాండ్‌లో రద్దీ



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

డిజిటల్ కార్డుల సర్వేను పక్కాగా నిర్వహించాలి

కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి, పాల్గొన్న కలెక్టర్, అధికారులు

భువనగిరి (కలెక్టరేట్), అక్టోబరు 1: ఈ నెల 3నుంచి రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను పక్కాగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిష్కారం, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుకోసం లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతి కుమారి సమీక్షించారు. డిజిటల్ కార్డుల జారీకి ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రెండు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వేను నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలయితే రెండు వార్డులు, లేదా డివిజన్లు ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి ప్రతీ కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి ఈ నెల 8వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పి ఈ నెల 15వ తేదీ నాటికి ప్రతీ మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ వర్తింపజేసి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హనుమంతు కే.జెండగే, అదనపు కలెక్టర్లు కె.గంగాధర్, పి.బెన్‌షాలోమ్, ఆర్డీవోలు అమరేందర్, శేఖర్‌రెడ్డి, డీపీవో సునంద, మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో భాగస్వాములు కావాలి

కలెక్టర్ హనుమంతు కే జెండగే



పారా టాపర్‌గా నిలిచిన దేవెళ్ల హర్షితను సన్మానిస్తున్న కలెక్టర్

బీబీనగర్, అక్టోబరు1: సైనిక శిక్షణతో త్రివిధ దళాల్లో చేరి దేశరక్షణలో భాగస్వాములు కావాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆర్మీ మహిళా కళాశాల విద్యార్థులకు సూచించారు. మంగళవారం బీబీనగర్ శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. ఆర్మీ ఎయిర్ ఫోర్స్ ట్రైనింగ్ స్టేషన్ ఆగ్రాలో పారా బేసిక్ కోర్సును పూర్తిచేసిన విద్యార్థిని దేవెళ్ల హర్షితను సన్మానించి అభినందించారు. అనంతరం కళాశాలలో అందిస్తున్న కోర్సును సైనిక శిక్షణ వివరాలను కళాశాల ప్రిన్సిపల్, లెఫ్టినెంట్ కల్నల్ ఆనందర్‌రావు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారా బేసిక్ కోర్సు ఎన్‌సీసీలో సాహసోపేతమైనదని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నిపుణుల పర్యవేక్షణలో అత్యంత క్లిష్టమైన పారా షూట్, జంపింగ్స్‌లను ధైర్య సాహసాలతో విజయవంతంగా పూర్తి చేసిన హర్షితను అభినందిస్తున్నట్లు చెప్పారు. ఆయనవెంట ఎన్‌సీసీ హైదరాబాద్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఆనంద్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రూప ఉన్నారు.

సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టంతో వృద్ధులకు న్యాయం

భువనగిరి (కలెక్టరేట్): సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టంతో వృద్ధులకు న్యాయం జరుగుతుందని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసే బాధ్యత పిల్లలపై ఉందన్నారు. 2007లో వచ్చిన సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం పిల్లలు తమ తల్లిదండ్రులను ఆర్థికంగా, శారీకంగా, ఆరోగ్యపరంగా పర్యవేక్షించవల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని, జాగ్రత్తగా చూసుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు కలెక్టర్ కె.గంగాధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తి పంపకం చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ నర్సింహారావు, గుట్ట ఏసీపీ రమేశ్, డీఎంఅండ్ హెచ్‌వో యశోద, ఆర్డీవోలు పి.అమరేందర్, శేఖర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు బాలేశ్వర్, శంకర్‌రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మోహన్‌రెడ్డి, బాలరాజు, సూపరింటెండెంట్ శశికళ, సీడీపీవోలు స్వరాజ్యం, శైలజ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లపై పర్యవేక్షణ

- అధికారులు బస చేయాలని ప్రభుత్వ ఆదేశం
- హాస్టళ్లను సందర్శిస్తూ, బస చేస్తున్న అధికారులు
- విద్యార్థులకు అందిస్తున్న మెనూ, సౌకర్యాలపై నివేదికలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో సమస్యల పరిష్కారంపై దృష్టి

సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పలు హాస్టళ్లలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడంతోపాటు భోజన వసతి సరిగ్గా లేకపోవడంతో అనారోగ్యం పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో సంక్షేమ శాఖ అధికారులు హాస్టళ్ల నిర్వహణ పడక్బందీగా చేపట్టాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

- (ఆంధ్రజ్యోతి-యాదాద్రి)



విద్యార్థులతో కలిసి రాత్రిబస చేసిన ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి జైపాల్‌రెడ్డి (ఫైల్)

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో ప్రస్తుతం అత్యంత పేదరికాన్ని అనుభవిస్తున్న విద్యార్థులే చదువుకుంటున్నారు. కొంచెం ఆర్థికంగా ఉన్న కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లలో చదివిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తే గాని పూట గడవని కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదువుతున్నారు. వీరందరికీ కూడా హాస్టళ్లలో నాణ్యమైన భోజనంతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లు మొత్తం 19వరకు ఉండగా, 11బాలుర హాస్టళ్లలో 473మంది విద్యార్థులు, ఎనిమిది బాలికల హాస్టళ్లలో 501మంది విద్యార్థుల వరకు చదువుకుంటున్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో జిల్లాలో మొత్తం బాలురు, బాలికలు ఎనిమిది హాస్టళ్లు ఉండగా, 683మంది విద్యార్థులున్నారు. బీసీ సంక్షేమ శాఖ పరిధిలో మొత్తం 15 బాలురు, బాలికల వసతిగృహాలున్నాయి. వీటిలో 10బాలురు హాస్టళ్లలో 393 మంది విద్యార్థులు, ఐదు బాలికల హాస్టళ్లలో 231 మంది విద్యార్థులుంటున్నారు. విద్యార్థులకు నాలుగు జతల దుస్తులు, కార్పెట్‌లు, బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు, స్కూల్ బ్యాగ్‌లు, మ్యాట్రిస్, పిల్లోస్, నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం కల్పిస్తున్న ఈ వసతులన్నీ కూడా పక్కాగా అమలవుతున్నాయా? విద్యార్థుల స్థితిగతులపై తెలుసుకునేందుకు జిల్లాయంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, ఎలాంటి వసతులు కల్పించాలన్న వాటిపై పూర్తిస్థాయి నివేదికను అందించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని సంక్షేమ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు హాస్టళ్లలో రాత్రి బసచేస్తూ, విద్యార్థులతో కలిసి నిద్రిస్తున్నారు. ఉదయం వేళల్లో వారికి హాస్టళ్లలోని మరుగుదొడ్లు, స్నానాల గదులు సరిపడా ఉన్నాయా? టిఫిన్, పాలు, గుడ్లు ఇస్తున్నారా? భోజనం ఎలా ఉంటుందని పర్యవేక్షిస్తున్నారు. దీంతో సౌకర్యాలు మెరుగయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది.

మెనూ అమలుపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వం అందజేస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇకనుంచి జిల్లాస్థాయి అధికారులు హాస్టళ్లలో బసచేసి, వారి పర్యవేక్షణలో హాస్టళ్లలో నాణ్యమైన భోజనంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా? వార్డెన్ల పర్యవేక్షణ ఎలా ఉంది? విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఎలాంటి సౌకర్యాలు కల్పించాలన్న అంశాలపై జిల్లాయంత్రాంగం దృష్టి సారించింది. హాస్టళ్ల విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెడుతున్నప్పటికీ, పప్పు, కూరలు చాలా పలుచగా, నాసిరకంగా ఉంటున్నాయన్న ఆరోపణలున్నాయి. విద్యార్థులకు పోషకాహారం కోసం రోజువారీగా అందజేస్తున్న గుడ్లు, పాలు, పండ్లు సైతం తాజాగా ఉండటంలేదని, వారినికోసారి మాంసాహారం సైతం సక్రమంగా పెట్టడం లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సంక్షేమ శాఖల అధికారులతోపాటు మండల ప్రత్యేకాధికారులు విద్యార్థులతో మమేకం కానున్నారు. వీరు హాస్టళ్లలో అధికారులు గుర్తించిన సమస్యలను కూడా పూర్తి నివేదికను రూపొందించనున్నారు. అన్ని హాస్టళ్లల్లో ప్రత్యేకంగా ట్యూటర్‌ను నియమించినప్పటికీ, పర్యవేక్షణ అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు చదువుల్లో రాణించలేకపోతున్నారు. చాలావరకు హాస్టళ్లల్లో ఉదయం 5నుంచి 6గంటల వరకు, రాత్రి వేళల్లో 5గంటల నుంచి 6 వరకు విధిగా విద్యార్థులను చదివించాలి. అయితే పర్యవేక్షణ అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు చదువుపట్ల శ్రద్ధ చూపడంలేదు. అదేవిధంగా హాస్టల్ విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. దీంతో ఒకప్పుడు ఆటల్లో రాణించిన విద్యార్థులు... నేడు ఆదరణ లేక క్రీడలకు దూరం కావల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో హాస్టళ్లల్లో నెలకొన్న సమస్యలపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది.

హాస్టళ్లలో నిద్ర చేస్తున్నాం

జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో రాత్రిపూట నిద్ర చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి అధికారులు హాస్టళ్లను సందరిస్తూ... రాత్రి బసచేసి, విద్యార్థుల సౌకర్యాలపై దృష్టి సారిస్తున్నాం. ఇప్పటివరకే జిల్లాలోని పలు సంక్షేమ హాస్టళ్లలో అధికారులు విద్యార్థులతో కలిసి నిద్రచేశారు. జిల్లాలోని అన్ని బాలురు, బాలికల హాస్టళ్లల్లోనూ మెనూ అమలు తీరుపై పర్యవేక్షిస్తున్నాం. విద్యార్థుల సమస్యలను కూడా తెలుసుకుంటున్నాం. అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం.

- జైపాల్‌రెడ్డి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి




అడుగుజాడలో నడవాలని..
నిత్యం స్మరించాలని

- జాతిపిత గాంధీ విగ్రహాల ఏర్పాటు
- నిజాం కాలం నుంచే విగ్రహాలు
- గాంధీ మార్గం వారికి అనుసరణీయం
- స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే గాంధీ విగ్రహాల ఏర్పాటు

• 7లో..

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30, 9.45,12.15,12.25,12.30, 12.45,1.00,3.30,3.45, 3.45,4.00,4.15,6.45,7.00, 7.05,7.15,7.30,10.00, 10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30, 10.00,11.35,11.55,12.10,
జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15, 11.35,11.55,12.15,2.20, 2.50,3.10,3.30,3.50,5.55, 6.25,6.45,7.05,7.25,9.30,10.00, 10.20,10.30,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15, 12.40,2.20,2.50,3.50,5.55,6.25, 7.00,7.25,9.30,10.00,10.30,
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20

MASS JATHARA



వరంగల్ | నిజామాబాద్ | ఆదిలాబాద్ | మెదక్ | ఖమ్మం | మహబూబ్‌నగర్ | కరీంనగర్ | నల్గొండ | రంగారెడ్డి | రాయచూర్ | హిందూపురం

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సినీ ప్లానెట్ - కొంపల్లి	PVR గలేరియా - పంజాగుట్ట	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
జె.పి.సినిమాస్ - చందానగర్	PVR బికాన్ - హైటెక్‌సిటీ	జిఎస్ఎమ్ - మదీనగూడ
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR పివిఆర్ - ఎర్రమంజిల్	నెక్లెస్ సత్య - కవాడిగూడ
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR పివిఆర్ - ముసారాంబాగ్	ప్రిస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి

ఎస్‌ఐ 70 - వరంగల్	శ్రీదేవి 70 - కొత్తకోట	శ్రీనివాస 70 - నర్సాపూర్	రమేష్ 70 - కారెపల్లి	మహేశ్వరి - నారాయణపేట్
శ్రీనివాస 70 - కరీంనగర్	భువనేశ్వరి 70 - విజా	తిరుమల 70 - గజ్వేల్	లక్ష్మీనివాస - మహబూబ్‌నగర్	మరియు
రామకృష్ణ 70 - పరకాల	శ్రీనివాస 70 - ఆమనగల్	రామకృష్ణ టాకీస్ - ఎల్లారెడ్డి	శివం 70 - సోరపాక	మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	ఐశ్వర్య - కాటెదాన్ 2.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ (150-100/-50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తారకరామ 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
విశ్వేశ్వర మల్టిప్లెక్స్ - భీరంగూడ (235/-175/-150/-50/-) 2.45pm	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm	సినిమాస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30	సినిమాస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00	సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00

వరంగల్ | ఖమ్మం | కరీంనగర్ | నిజామాబాద్ | మహబూబ్‌నగర్ | ఆదిలాబాద్ | మెదక్ | నల్గొండ | రంగారెడ్డి | రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి **4.15pm**
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ **1.40pm**
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ **7.30pm**
PVR పివిఆర్ - ముసారాంబాగ్ **7.50pm**
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం **7.20pm**
సినీ ప్లానెట్ - కొంపల్లి **4.35pm**
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ **7.20pm**
ఏషియన్ రాధిక - కాప్రా **10.45am**
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ **2.00pm**
మీరజ్ సినిమాస్ - బాలానగర్ **2.00pm**
మీరజ్ సినిమాస్ - చందానగర్ **2.00pm**
టివోలి - సికింద్రాబాద్ **4.35pm**
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ **2.45pm**
జె.పి.సినిమాస్ - చందానగర్ **10.30pm**

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ముక్తా ఏ2 - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR బికాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	సైబర్‌మాల్ - సనత్‌నగర్
PVR ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	సుధా - శాలిబండ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	

BGM STUDIO RELEASE

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టేజ్‌మాల్ - మదాపూర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ముక్తా ఏ2 - అమీర్‌పేట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR గలేరియా - పంజాగుట్ట	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	ముక్తా ఏ2 - చౌలాపల్లి
PVR బికాన్ - హైటెక్‌సిటీ	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంటర్‌టైన్ ఏఎస్ - నాంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రామ ఎ/సి - వనపర్తి	భువనేశ్వరి - విజా	శ్రీదేవి 70 - కొత్తకోట	తిరుమల - గద్వేల్
శ్రీనివాస - నర్సాపూర్	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	వెంకటరమణ - జడ్చర్ల	బృంధావన్ - ఆర్మూర్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

అడుగుజాడలో నడవాలని.. నిత్యం స్మరించాలని



- స్వాతంత్య్రం సిద్ధించిన తొలినాళ్లలోనే గాంధీ విగ్రహాల ఏర్పాటు
- నిజాం కాలంలోనూ ఏర్పాటు
- గాంధీ మార్గం వారికి అనుసరణీయం

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పలుగ్రామాల ప్రజలు స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుండి నడిపించిన మహాత్ముడు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీపై ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. రజకారుల సమయంలోనూ, స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే గాంధీ, కస్తూర్బా విగ్రహాలను ఏర్పాటుచేసి ఆయన్ను స్మరించుకున్నారు. సత్యం, క్రమశిక్షణ, సన్మార్గంలో పయనించాలని గాంధీని మహాత్ముడిగా కొలుస్తూ భక్తిని చాటుకున్నారు. రజాకారుల పరిపాలన కొనసాగుతున్నా ధైర్యంతో గాంధీ విగ్రహం తమ కళ్లెదుట ఉండాలనే ఆకాంక్షతో భక్తితో ఏర్పాటుచేసుకున్నారు. మండలంలోని పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, వెలిమినేడు గ్రామాల్లో గాంధీ విగ్రహాలను ఏర్పాటుచేసుకుని జయంతి, వర్ధంతులు నిర్వహిస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

- చిట్యాల రూరల్

గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు

వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని చిన్నరాములు 1982లో గాంధీ విగ్రహాన్ని గ్రామానికి బహూకరించారు. దీంతో గ్రామపంచాయతీ సమీపంలోని గ్రంథాలయం వద్ద ప్రత్యేకంగా దిమ్మెను ఏర్పాటు చేసి, అదే ఏడాది అక్టోబరు 21న అప్పటి కలెక్టర్ కే లక్ష్మీనారాయణతో విగ్రహావిష్కరణ చేయించారు. అప్పటినుంచి మహాత్మా గాంధీని స్మరించుకుంటూ గ్రామస్థులు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రజాకారుల కాలంలోనే గాంధీ విగ్రహం



రజకారుల పాలన సమయంలో నాకు 18 ఏళ్లు. గ్రామానికి చెందిన కందిమళ్ల జగ్గారెడ్డి, ఆకారపు భిక్షపతి కలిసి 1948-49 కాలంలో గాంధీ విగ్రహం ఏర్పాటుచేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రాథమికపాఠశాల భవనం అప్పట్లో పోలీస్‌స్టేషన్‌గా ఉండేది.దాని ఎదురుగా వారిద్దరూ పట్టుదలతో దిమ్మెను నిర్మించి గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. రజాకార్లు వారిని ఏమీ అనలేదు. ఆ రోజుల్లో గాంధీ విగ్రహానికి పూజలుచేసేవాళ్లం. అనంతరం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను చేస్తున్నాం.

- మైల మాలేగాం, పెద్దకాపర్తి

భార్యాభర్తలు అన్యోన్యంగా ఉండాలని...



గ్రామానికి చెందిన పాశం సీతారెడ్డి కుమారుడు రాంరెడ్డి 1950లో రాంరెడ్డి మొదట గాంధీ విగ్రహం తీసుకురాగా మురళమ్మ తమతో పాటు గ్రామంలోని భార్యాభర్తలు అన్యోన్యంగా ఉండాలనే ఆకాంక్షతో కస్తూర్బా విగ్రహాన్ని కూడా తీసుకురావాలని కోరగా ఆమె విగ్రహాన్ని తెచ్చారు. వీటిని గ్రామకూడలిలో ఏర్పాటు చేశారు. ఊహ తెలిసేంత వరకు విద్యనభ్యసించే చిన్నారులు, యువకులు, పెద్దలు మహాత్ముని విగ్రహం ఎదుట చుట్టూ కూర్చుని భక్తి శ్రద్ధలతో ఎంతో ఇష్టంగా భజన చేసేవాళం.



-గంగాపురం అంజయ్య, చిన్నకాపర్తి

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.148	220	250
సూర్యాపేట	రూ.145	210	240
నల్లగొండ	రూ.132	190	220

చికెన్ ధరలు

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	588.80 అడుగులు
టీఎంసీలు	308.4658
ఎడమకాల్వకు నీటి విడుదల	8,082
కుడికాల్వకు	10,120
విద్యుత్ కేంద్రం ద్వారా	29,435
సాగర్‌కు నీటి రాక	36,163
ఎస్‌ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	50,637 క్యూసెక్కులు

- నాగార్జునసాగర్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	44.74 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	29,886
నీటి విడుదల	26,925

- మేళ్లచెర్వు

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	643.80 అడుగులు
టీఎంసీలు	3.804
ఇన్‌ఫ్లో	1,665.05 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	1,665.01 క్యూసెక్కులు

- కేతేపల్లి

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు

భువనగిరి అర్బన్, అక్టోబరు 1: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, స్వామికి నిత్యపూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయ స్వామికి వేదమంత్రాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ చేశారు. ప్రధానాలయంలోని స్వయంభువులను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణపర్వాలను పాంచరాత్రాగమశాస్త్రరీతిలో నిర్వహించారు. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి ముఖ మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్యపూజలు, నిత్య రుద్రహవనం శైవగామ పద్ధతిలో కొనసాగాయి. 6,500మంది భక్తులు లక్ష్మీనృసింహుడిని దర్శించుకోగా, ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.8,51,829 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.



ఆంజనేయస్వామి ఆలయంలో హారతి ఇస్తున్న అర్చకుడు

దసరాకు ప్రత్యేక బస్సు సర్వీసులు షురూ

నల్లగొండ, అక్టోబరు 1 : దసరా పండుగను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులను మంగళవారం నుంచి ప్రారంభించింది. హైదరాబాద్ నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాలకు ఈ బస్సులు ప్రయాణించనున్నాయి. ప్రత్యేకంగా 448 ప్రత్యేక బస్సులను ఈ నెల 16వ తేదీ వరకు నడుపనున్నారు. మంగళవారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు, అదేవిధంగా తిరుగు ప్రయాణం కోసం 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఈ బస్సులను నడపనున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతున్న దృష్ట్యా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లను ఎక్కువసంఖ్యలో నడిపేందుకు ఏర్పాటుచేశారు. ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఆర్టీసీ ఈ నెల 11వ తేదీన 125 బస్సులను ఏర్పాటు చేసుకున్నారు. ఈ బస్సులు నల్లగొండ, నార్కట్‌పల్లి, మిర్యాలగూడ, కోదాడ, సూర్యాపేట డిపో నుంచి హైదరాబాద్ వరకు ప్రయాణికులను చేరవేస్తాయి. అదేవిధంగా దేవరకొండ డిపో నుంచి ఐఎస్ సదన్ వరకు, యాదగిరిగుట్ట డిపో నుంచి ఉప్పల్ క్రాస్ రోడ్డు వరకు బస్సులు నడుపనున్నారు. వీటితో పాటు నిత్యం ఆయా డిపోల నుంచి 516 సర్వీసులు యథావిధిగా ప్రయాణికులను గమ్యాలకు చేరవేస్తాయి.

ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు: ఆర్ఎం

బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆయా రూట్లల్లో బస్సులు నడుపుతామని నల్లగొండ ఆర్ఎం రాజశేఖర్ తెలిపారు. మొత్తం 639 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా అదనపు సర్వీసులు సైతం సిద్ధంగా ఉంచామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కోసం కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్, హయత్‌నగర్ రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించనున్నట్లు ఆర్ఎం తెలిపారు.

బండరాళ్ల మధ్య తల చిక్కి కోడె మృతి

నార్కట్‌పల్లి, అక్టోబరు 1: మేతకు వెళ్లిన ఓ కోడె బండరాళ్ల మధ్య ఇరుక్కుని ఊపిరాడక మృతి చెందింది. మంగళవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులో ఈ ఘటన జరిగింది. చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో గోశాలను నిర్వహిస్తున్నారు. భక్తులెవరైనా కోడె మొక్కులు ఉంటే కోరికలు నెరవేరగానే ఆవులను, కోడెలను దేవస్థానానికి అందజేస్తారు. ఇలా భక్తులు సమర్పించిన ఆవులు, కోడెలను చెర్వుగట్టు నుంచి నార్కట్‌పల్లికి వచ్చే దారిలో ఉన్న గోశాలలో సంరక్షిస్తున్నారు. దేవస్థానం అభివృద్ధిలో భాగంగా గుట్టపై చేపట్టిన కల్యాణ మండప విస్తరణ పనులతో వెలికితీసిన బండరాళ్లను దేవస్థానం భూమిలో పారబోశారు. రోజు మాదిరిగానే మేతకు వెళ్లిన ఓ కోడె బండరాళ్ల మధ్య తలపెట్టడంతో ఇరికింది. ఎవరూ గమనించకపోవడంతో ఊపిరాడక మృతి చెందింది. బండరాళ్ల మధ్య ఇరికి మృతిచెందిన కోడెను ఓ పశువుల కాపరి గుర్తించి, గోశాల బాధ్యులకు సమాచారం అందించాడు. ఎక్స్‌కవేటర్ సహాయంతో బండరాళ్లను తొలగించి అనంతరం ఖననం చేశారు.



బండరాళ్ల మధ్య చిక్కుకున్న కోడె(రౌండప్‌లో)

కారు ఢీ కొని తీవ్ర గాయాలు

నార్కట్‌పల్లి, అక్టోబరు 1 : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గోపలాయపల్లికి చెందిన దండిగ యాదయ్య బస్టేజీ నుంచి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా చిట్యాల వైపు నుంచి నార్కట్‌పల్లి వైపునకు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో తలకు బలమైన గాయాలవడంతో చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై బాధిత కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

కులపెద్దల తీరుతో దంపతుల ఆత్మహత్యాయత్నం

రామన్నపేట, అక్టోబరు 1: భూవివాదం పరిష్కారంపై కులపెద్దలు చెప్పిన మాట వినకపోవడంతో తమను ఏ కార్యక్రమానికీ రానివ్వడం లేదనే మనస్తాపంతో దంపతులు ఆత్మహత్యాయత్నం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో ఈ ఘటన జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మునిపంపులకు చెందిన సోదరులు కల్లూరి నర్సింహ, కల్లూరి రమేష్‌లు తండ్రి నుంచి తమకు సంక్రమించిన ఆరు ఎకరాల భూమిని చెరి మూడు ఎకరాలు పంచుకున్నారు. ఇద్దరూ కల్లుగీత పనులు చేసుకుంటూ, వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. భూమి పంపిణీ సక్రమంగా జరగలేదని, కొన్నిచోట్ల ఎగుడుదిగుడుగా ఉందని, కొలతలు సరిగా లేవని ఆరు నెలలుగా సోదరుల మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయమై గ్రామంలో పలుమార్లు కులపెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టగా వారు సూచించిన పరిష్కారాన్ని తమ్ముడు రమేష్ అంగీకరించలేదు. అప్పటి నుంచి అన్నదమ్ముల మధ్య వివాదం కొనసాగుతోంది. గత నెల 26వ తేదీన గ్రామంలో జరిగిన బోనాల పండుగలో తమ కుల దేవతకు బోనాలు పెట్టకుండా కులపెద్దలు అడ్డుకున్నారని రమేష్ రామన్నపేట పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదుచేశాడు. తమ మాట విననందుకు క్షమాపణ చెప్పాలని కులపెద్దలు రమేష్‌కు తేల్చిచెప్పినా అందుకు నిరాకరించాడు. వరుస ఘటనలతో మనస్తాపానికి గురైన రమేష్, వసంత దంపతులు సోమవారం తమ వ్యవసాయ పొలం వద్ద పురుగు మందు తాగి, తమ పిల్లలను(ముగ్గురు కుమారులు) బాగా చూసుకోవాలని బంధువులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. గ్రామానికి చెందిన మామిళ్ల అశోక్, మామిడి పాండురెడ్డి, ఉడుతల శ్రీను, తాళ్లపల్లి దుర్గయ్య, తొలుపునూరి చంద్రశేఖర్, ఉయ్యాల నర్సింహ తదితరులు అవమానించటంతో మనస్తాపానికి గురైనట్లు చెప్పారు. కుటుంబ సభ్యులు వెంటనే పొలం వద్దకు వెళ్లి చూడగా, అపస్మారక స్థితిలో ఉండటంతో చికిత్స నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. డ్యూటీ డాక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి సమాచారాన్ని తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్ఐ మల్లయ్య తెలిపారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్, వసంత

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



శ్రీదేవిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 1: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీపార్క్ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కుర్రా శ్రీదేవి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం కురువా తెలిపారు. 8వ తరగతి చదువుతున్న శ్రీదేవి నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటలో ఇటీవల నిర్వహించిన అంతర్‌జిల్లా కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. దీంతో ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి హాస్టల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవిని అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రవీణ్, రాంరెడ్డి, చారి, ఎలిషా, సలీమా, సలీమా తదితరులు పాల్గొన్నారు.

440 కిలోల బెల్లం పట్టివేత

హుజూర్‌నగర్, అక్టోబరు 1 : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అధికారులు మంగళవారం దాడులు చేశారు. మేళ్లచెర్వు మండలం కొత్తతండాకు చెందిన ఓర్సు వీరస్వామి, ఓర్సు మంగమ్మ బైక్‌పై నాలుగు లీటర్ల సారా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. అదేవిధంగా చింతలపాలెం మండలం యర్రకుంటతండాకు చెందిన వాంకుడోత్ రవి, వాంకుడోత్ నరేష్ ఓ వాహనంలో 440 కిలోల బెల్లం, ఐదు లీటర్ల సారా తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ దివ్య, రుక్మారెడ్డి, ధనుంజయ్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులను బురిడీ కొట్టించిన ముఠా అరెస్ట్

- ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురి రిమాండ్

సూర్యాపేట క్రైం, అక్టోబరు 1 : సాంకేతిక పరిజ్ఞానంతో ఏటీఎంలలో నగదును చోరీ చేసే ఇద్దరు దొంగలను సూర్యాపేట జిల్లా కేంద్ర పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 8 వివిధ బ్యాంకులకు చెందిన ఏటీఎం కార్డులు, రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను సూర్యాపేట డీఎస్పీ జీ రవి మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలోని పోచంపల్లి బ్యాంకు ఏటీఎంలో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు సీసీ కెమెరాలు తొలగించి చోరీ చేసినట్లు బ్యాంకు అధికారులు సెప్టెంబరు 27న పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆ మేరకు కేసు విచారణలో భాగంగా బ్యాంకు ఏటీఎంతో పాటు బ్యాంకులోని సీసీ కెమెరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా ముగ్గురు యువకులు చోరీ చేసినట్లు గుర్తించి వారిని పట్టుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అందులో భాగంగా మంగళవారం సూర్యాపేట పట్టణ పోలీసులు పట్టణంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గౌరవ్‌కుమార్‌యాదవ్, ఉదయభాను అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా పోచంపల్లి బ్యాంకు, డీబీఎస్ బ్యాంకుల ఏటీఎంలలో చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. నేరస్తుల నుంచి వివిధ బ్యాంకులకు చెందిన ఎనిమిది ఏటీఎం కార్డులు, రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. మరో నేరస్తుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన విమల్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడన్నారు. సమావేశంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ జీ రాజశేఖర్, పట్టణ ఎస్ఐ బాల్నె కుశలవ, సిబ్బంది గొర్ల క్రిష్ణయ్య, గోదేశి కర్ణాకర్, జోగు సైదులు, చీకూరి మధు, సందీప్ ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

పాతటెక్నాలజీ ఏటీఎంలలో..

నిందితులు పాతటెక్నాలజీతో నడుస్తున్న ఏటీఎం కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటారు. నిందితులు వారి కుటుంబసభ్యులు, బంధువుల ఏటీఎంల కార్డులతో పాతటెక్నాలజీతో కూడిన ఏటీఎంలలో నగదును డ్రా చేస్తారు. ఆ సమయంలో ఏటీఎం మిషన్ వద్ద ఉంటే సీసీ కెమెరాలను తొలగిస్తారు. ఏటీఎం మిషన్ నుంచి నగదు బయటకు వచ్చే సమయంలో మిషన్‌కు ఉండే ఓ కేబుల్ వైర్‌ను తొలగిస్తారు. దీంతో నగదు బయటకు రాగానే తీసుకుంటారు. కానీ సంబంధిత ఖాతాదారుడికి నగదు రాలేదని ఏటీఎం మిషన్ మరమ్మతు అయిందని బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పరిశీలించిన బ్యాంకు అధికారులు ఏటీఎం మిషన్ మరమ్మతుకు గురికావడం గమనించి తిరిగి ఖాతాదారుడి ఖాతాలో నగదు జమచేస్తారు. దీంతో బ్యాంకులకు నష్టం జరుగుతోంది.

వేధిస్తున్నాడనే ఇతరులతో కలిసి భర్త హత్య

డిండి, అక్టోబరు 1 : నల్లగొండ జిల్లా డిండి మండలం చెర్కుపల్లి శివారులో జరిగిన యువకుడి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. దేవరకొండ డీఎస్పీ గిరిబాబు మంగళవారం డిండి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డిండి మండలం కామేపల్లికి చెందిన నకిరేకంటి అంజమ్మ, సాయిలుకు నలుగురు కుమార్తెలు. చిన్నకుమార్తె రమాదేవిని గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన శ్రీపతి జగదీష్(35) పదేళ్ల కిందట జగదీష్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. గత రెండేళ్లుగా భార్యాభర్తల మధ్య విభేదాలు వచ్చాయి. పలుమార్లు డిండి పోలీస్‌స్టేషన్‌లో వీరిద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా విడివిడిగా ఉంటున్నారు. జగదీష్ భార్య రమాదేవి తన ఇద్దరు కుమారులతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. జగదీష్ వరుసకు కుమార్తయ్యే బాలికను ఆరు నెలల కిందట బెదిరించి పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు బాలికను వెంటనే తమ గ్రామానికి తీసుకువచ్చారు. ఇది సరైన పద్ధతికాదని నచ్చజెప్పినా వినకుండా సెల్‌ఫోన్ గ్రూపుల్లో బాలికతో దిగిన ఫొటోలను జగదీష్ పోస్టు చేసి వేధిస్తున్నాడు. బాలిక తండ్రి హైదరాబాద్‌లోని అల్వాల్ పోలీసులకు జగదీష్‌పై ఫిర్యాదుచేశాడు. అక్కడి పోలీసులు జగదీష్‌పై కిడ్నాప్ కేసు నమోదు చేశారు. అయినా తీరుమార్చుకోకపోవడంతో జగదీష్‌పై భార్య రమాదేవి, సడ్డకుడు, అతడి, కుమారులు కక్ష పెంచుకున్నారు. హైదరాబాద్ అల్వాల్‌లో నివాసముంటున్న జగదీష్ ఇంటికి సెప్టెంబరు 27న ఉదయం ఆరు గంటలకు భార్య రమాదేవి, సడ్డకుడు కుటుంబసభ్యులతో కలిసివెళ్లారు. కులపెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని చెప్పి జగదీష్‌ను కాళ్లు, చేతులు కట్టి అరవకుండా చున్నీతో నోరుకట్టారు. అద్దెకు తీసుకున్న కారులో దేవరకొండ మీదుగా చెర్కుపల్లి గ్రామ శివారులోకి చేరుకున్నారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో జగదీష్‌ను చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి బండరాయితో మోది హత్యచేశారు. సెప్టెంబరు 28న గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, సీఐ సురేష్ సంఘటనా స్థలాన్ని చేరుకొని సీసీ కెమెరాలు పరిశీలించి ఎస్ఐలు రాజు, సతీష్‌లతో బృందాన్ని ఏర్పాటుచేశారు. కామేపల్లి గ్రామంలో తలదాచుకున్న నిందితులను ప్రత్యేక బృందం అదుపులోకి తీసుకుని విచారించడంతో మిస్టరీ వీడిందన్నారు. 48 గంటల్లో ప్రత్యేక బృందం కేసు మిస్టరీని ఛేదించినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రత్యేక బృందంలో ఉన్న సీఐ సురేష్, డిండి ఎస్ఐ రాజు, చందంపేట, నేరేడుగొమ్ము ఎస్ఐలు సతీష్‌లు, డిండి కానిస్టేబుల్ హుస్సేన్, సైదమ్మ, హోంగార్డులు తిరుపతి, గణేష్‌లను ఎస్పీ అభినందించి, రివార్డు ప్రకటించినట్లు డీఎస్పీ గిరిబాబు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న దేవరకొండ డీఎస్పీ గిరిబాబు

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



శివపార్వతి(ఫైల్)

భూదాన్‌పోచంపల్లి, అక్టోబరు 1 : భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో జరిగింది. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం మీనవల్లు గ్రామానికి చెందిన చల్లా శివపార్వతి(20) వారి అమ్మమ్మవాళ్ల ఇంటిలో ఉండి చదువుకుంది. ఆ సమయంలో బంధువైన కృష్ణప్రసాద్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమ వివాహానికి దారితీసింది. అక్కడ వివాహం చేసుకుని భూదాన్‌పోచంపల్లికి వచ్చి రక్షణ కల్పించాలని పోలీసులను శ్రయించారు. అయితే వారు భూదాన్‌పోచంపల్లిలోని రాజీవ్‌నగర్‌కాలనీలో నివాసముంటున్నారు. భర్త కృష్ణప్రసాద్ ఓ కిరాణ దుకాణంలో పని చేస్తున్నాడు. భార్యాభర్తలకు తరుచూ కుటుంబ కలహాలతో గొడవ పడుతున్నారని, ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన శివపార్వతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంగళవారం సాయంత్రం ఉరివేసుకుంది. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే ఎస్ఐ భాస్కర్‌రెడ్డి సంఘటనాస్థలాన్ని చేరుకున్నారు. ఆర్ఐ వెంకట్‌రెడ్డితో పంచనామా నిర్వహించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. భర్త ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కాగా, భార్య మూడు నెలల గర్భవతి. ఆమెకు మంగళవారం మధ్యాహ్నం భర్త స్థానిక ఆస్పత్రిలో చూపించినట్లు తెలిపారు. తర్వాత పనికి వెళ్లాడు. ఆ తర్వాత ఆమె బలవన్మరణానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు.

రూ.లక్షకు రూ.వెయ్యి కమీషన్

రామగిరి, అక్టోబరు 1 : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకుల్లో రుణాలను మంజూరు చేస్తోంది. ప్రతి నెలా కొంతమొత్తాలను పొదుపు చేయిస్తోంది. అయితే ఆయా సంఘాలను నడిపించేందుకు ప్రభుత్వం ఆర్పీ(రిసోర్స్ పర్సన్)లకు గౌరవ వేతనం ఇస్తోంది. మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించేందుకు ఆర్పీల ద్వారా మెప్మా అధికారులు కృషి చేస్తుంటారు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు ఆర్పీలు సంఘాలకు రుణాలు మంజూరులో కమీషన్లు డిమాండ్ చేస్తున్నారు. రూ.లక్షకు రూ.1000 చొప్పున వసూలు చేస్తున్నారు. నల్లగొండ పట్టణంలో 48వార్డులకు 2,409 మహిళ సంఘాలున్నాయి. ఆయా సంఘాలను నడిపించేందుకు 66మంది ఆర్పీలు ఉన్నారు. గత ఏప్రిల్ నుంచి నేటివరకు 176 సంఘాలకు రూ.22కోట్ల రుణాలు మంజూరయ్యాయి.

బ్యాంకర్లకు సైతం ఇవ్వాలంటూ వసూళ్లు

మహిళా సంఘాలకు మంజూరైన రుణాల్లో రూ.లక్షకు రూ.1000చొప్పున కమీషన్ ఆర్పీలు వసూలు చేస్తున్నారు. అయితే ఈ కమీషన్‌లో మెప్మా సిబ్బందికి బ్యాంకర్లకు వాటా ఇస్తున్నామని ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఒక్కో సంఘంలో 10మంది సభ్యులు ఉంటారు. ఒక్కో సభ్యురాలు వద్ద రూ.1000చొప్పున ఒక్క సంఘానికి రూ.10వేల చొప్పున వసూలు చేస్తున్నారు. కొంతమంది మెప్మా సిబ్బందే కమీషన్ వసూలు చేయాలని ఆర్డర్ వేస్తున్నట్లు సమాచారం. ఇటీవల మంజూరైన రూ.22కోట్లలో భారీగా కమీషన్ ముట్టజెప్పినట్లు సమాచారం. ఒక వేళ ఎవరైనా ఎందుకివ్వాలని ప్రశ్నిస్తే ఇది ఆనవాయితీ ఇష్టమైతే ఉండు లేకపోతే వెళ్లిపోవచ్చంటూ తెగేసి చెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా గతేడాది పాతబస్తీలో ఓ ఆర్పీ అవినీతి, అక్రమాల వెలుగుచూడటంతో మునిసిపల్ కమిషనర్ రమణాచారి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. అయినా ఆర్పీల్లో మార్పురాలేదంటున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం: కరుణాకర్, మెప్మా పీడీ, నల్లగొండ

మహిళా సంఘాల్లో ఆర్పీలు, మెప్మా సిబ్బంది కమీషన్ తీసుకొని రుణాలు ఇప్పిస్తున్నట్లు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. మహిళలు రూ.1000కదా అని మనకెందులే అని వెనకాడొద్దు. ఆరోపణల నేపథ్యంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం.

అశ్రునయనాల మధ్య యువకుల అంత్యక్రియలు

స్నేహితుడితో కలిసి కారు కొనేందుకు వెళ్లి సూర్యాపేట జిల్లా చిలుకూరు సమీపంలో సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మృత్యువాతపడిన ముగ్గురు యువకుల అంత్యక్రియలు మంగళవారం సాయంత్రం అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. యువకుల మృతితో ఆయా గ్రామాల్లో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థుల రోదనలు మిన్నంటాయి.

మాడ్గులపల్లి / వేములపల్లి, అక్టోబరు 1: రోడ్డు ప్రమాదంలో ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయి నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూరు గ్రామానికి చెందిన అవిరెండ్ల శ్రీకాంత్(21) కన్నీరుమున్నీరైంది. అవిరెండ్ల ఉప్పలయ్య, మరియమ్మలకు ఇద్దరు సంతానం. కాగా వీరిలో కుమార్తె ఐదేళ్ల వయస్సులో అనారోగ్యంతో మృతి చెందగా, కుమారుడు శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. శ్రీకాంత్ 10వ తరగతి పూర్తి చేసుకుని తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. గుంటిపల్లి అన్నారం గ్రామానికి చెందిన దినేష్(22) ఆగామోత్కూర్‌లో స్వీట్ బేకరీ నిర్వహిస్తూ తల్లితో కలిసి గ్రామంలో నివసిస్తున్నాడు. దినేష్, శ్రీకాంత్‌లు ఇద్దరు స్నేహితులు కాగా దినేష్ కారు కొనేందుకు కోదాడకు వెళ్దామని శ్రీకాంత్‌కు చెప్పడంతో వంశీతో కలిసి ముగ్గురు కలిసి ఒకే బైక్‌పై వెళ్లగా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. చేతికందిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కోదాడలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడంతో కుటుంబసభ్యులు, బంధువుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సాయంత్రం అంత్యక్రియలు పూర్తిచేశారు.



మృతులు శ్రీకాంత్, దినేష్, వంశీ(ఫైల్‌ఫొటోలు)

మొల్కపట్నంలో

వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లపుదాసు భాస్కర్, వెంకటమ్మ దంపతుల ఏకైక కుమారుడు వంశీ(22) ఇంటర్ పూర్తిచేసి, తండ్రికి చేదోడుగా ఉంటున్నాడు. ఇతడికి మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్‌తో మొల్కపట్నంలో వంశీ చదువుకున్న సమయంలో స్నేహితులయ్యారు. ఈ క్రమంలో శ్రీకాంత్ కోసం ఆయన స్నేహితుల వెంట వెళ్లి మృత్యువాత పడ్డాడు. కాగా వంశీకి ఇద్దరు చెల్లెలు ఉన్నారు. కూలీనాలీ చేసుకుంటున్న తల్లిదండ్రులకు వంశీ అండగా ఉన్నాడు. మంగళవారం సాయంత్రం భారీగా తరలివచ్చిన గ్రామస్థులు వంశీ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బంధువులు, గ్రామస్థుల రోదనలు అందరినీ కదిలించాయి.

సంబురంగా బతుకమ్మ వేడుకలు

భువనగిరి టౌన్, అక్టోబరు 1: దసరా సెలవుల ప్రారంభం రోజు మంగళవారం జిల్లాలోని అన్ని పాఠశాలల్లో బతుకమ్మ, దసరా వేడుకల సందడి నెలకొన్నది. బాలికలు సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. భువనగిరిలోని నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అలరించాయి. కరస్పాండెంట్ ఎం సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపల్ చిక్కా ప్రభాకర్‌గౌడ్, వైస్‌ప్రిన్సిపల్ ఎల్లేష్, తదితరులు పాల్గొని ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జీనియస్ హైస్కూల్‌లో బతుకమ్మ, దసరా వేడుకలను



చౌటుప్పల్‌లో బతుకమ్మ ఆడుతున్న కోమటిరెడ్డి లక్ష్మీరాజగోపాల్‌రెడ్డి

సంబురంగా జరుపుకున్నారు. రాంలీలా వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, ప్రిన్సిపల్ బి స్వర్ణలత మాట్లాడుతూ బతుకమ్మ, దసరా విశిష్టతను వివరించారు.

చౌటుప్పల్ టౌన్ : తెలంగాణలో పువ్వులనే దేవతగా కొలిచి పూజించే గొప్ప సంస్కృతికి నిదర్శనమే బతుకమ్మ పండుగ అని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీరాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని ట్రీనిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. 14 అడుగుల ఎత్తైన బతుకమ్మ చుట్టు విద్యార్థినులతో కలిసి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి ఆడి, పాడి సందడి చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీలతా శ్రీనివాస్, ట్రీనిటీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ వై. మంజుల, చైర్మన్ కృష్ణారావు పాల్గొన్నారు చౌటుప్పల్‌లోని బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాలతో పాటు చందన, గౌతమి స్కూళ్లలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సురేందర్ రెడ్డి, డిప్యూటీ హెచ్ఎం కె.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాఠశాల డైరెక్టర్ వంగూరి పాండు, అకడమిక్ డైరెక్టర్ వంగూరి స్వాతి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, టీఎస్ మోడల్‌స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, సరస్వతీ విద్యామందిర్, గౌతమీ గ్రామర్ స్కూల్, శాంతినికేతన్ హైస్కూల్, ఉషోదయ విద్యాలయం, లిటిల్‌ఫ్లవర్ స్కూల్ తదితర సంస్థల్లో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు.

మోటకొండూరు : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల, సెయింట్ పీటర్స్ పాఠశాలల్లో బతుకమ్మ అడారు. సెయింట్ పీటర్స్ పాఠశాలలో విద్యార్థిని వేసిన దుర్గామాత వేషధారణ ఆకట్టుకుంది. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హైస్కూల్‌లో మంగళవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు సంబురాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కాశీవిశ్వనాథ్, ఉపాధ్యాయులు నరేందర్, రాంమూర్తి, మదన్‌మోహన్, మంజుల, శ్యామల, చంద్రకళ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్: తెలంగాణ సాంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తోందని రామకృష్ణా విద్యాలయ ప్రిన్సిపల్ బండి రాజుల శంకర్ అన్నారు. ఆలేరులోని పలు ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్, సిద్దులు, వాణిశ్రీ, జయమ్మ, అన్నపూర్ణ ఉన్నారు.

రాజాపేట: మండలంలోని రాజాపేట, కుర్రారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పేరెంట్స్ డే, బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు స్వప్న, భాగ్యలక్ష్మీ, చంద్రకళ, భారతి, పార్వతి, మాధవి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అంబాల ప్రాథమికోన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎలుగు లింగయ్య ఉపాధ్యాయులు వెంకన్న, భాగ్యలక్ష్మి, ఆయా సునీత పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని శ్రీహిందూ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పవకంటి భాస్కర్‌రావు, అధ్యాపకులు దేవేంద్రరావు, శ్రీదేవి, లింగస్వామి, సునీల్, మౌనిక, తన్వీర్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మలతో విద్యార్థినులు



వలిగొండ: వర్కట్‌పల్లి పీహెచ్‌సీ వద్ద బతుకమ్మ ఆడుతున్న ఆశ వర్కర్లు



ఆలేరులో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు



భువనగిరిలో బతుకమ్మలతో బయలుదేరిన యువతులు



భువనగిరిలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి



శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం వంటి సంఘటనలకు బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

-చౌటుప్పల్ టౌన్

'రూ.100కొట్టు మేకను పట్టు' లాంటి స్కీంములు సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్నాయి?

ఏసీపీ: లక్కీ డ్రా స్కీములను నిర్వహించడం చట్ట పరంగా నేర చౌటుప్పల్ మునిసిపాలిటీలోని తాళ్లసింగారంలో రూ. 100 కొట్టు..మేకను పట్టు అన్న లక్కీ డ్రా స్కీం పేరుతో ఒక బ్రోచర్ ను సోషల్ మీడియాలో విడుదల చేశారు. వెంటనే సెల్ ఫోన్ నంబర్ల ఆధారంగా సదరు యువకుల కౌన్సిలింగ్ ఇచ్చాం. మార్పు రాకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.

డీజేలను ప్రభుత్వం నిషేధించిందా?

ఏసీపీ: అవును. నిజమే. ఎక్కడా డీజేను వినియోగించ కూడదు. డీజేను ఉపయోగించిన పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం. నార్మల్ మైక్ సెట్లను వినియోగించినా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి.

జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ ఎలా?

ఏసీపీ: జాతీయ రహదారిపై రాత్రి వేళలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలను నిర్లక్ష్యంగా నడపడం ఒకటైతే..నిద్ర మత్తు కూడ మరోక కారణంగా చెప్పవచ్చు. వాహనాలను బీటీ రోడ్డుకు కొద్ది దూరంగా నిలిపి నిద్ర పోవడం, విశ్రాంతి తీసుకోవడం వంటివి చేయడం మంచిది. ద్విచక్రవాహనదారులు బీటీ రోడ్డుపై ఎడమ వైపు నుంచి మాత్రమే వెళ్లాలి.

కొత్త పనులు గుర్తించాలి

ఆత్మకూరు(ఎం), అక్టోబరు 1: గ్రామాల్లో వచ్చే ఏడాదికి (2025-2026) ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించడానికి కొత్త పనులు గుర్తించాలని ఎంపీడీవో రాములునాయక్ ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి సిబ్బందికి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పనికి వచ్చే ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించేలా పనులను గుర్తించి సిద్ధంగా ఉంచాలని సూచించారు. సమావేశంలో ఏపీవో బి.రమేష్, పంచాయతీ కార్యదర్శులు, టి.ఏ.లు ఎఫ్ఏలు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

తుర్కపల్లి, అక్టోబరు 1: మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జడ్పీ సీఈవో శోభారాణి ఆదేశించారు. మంగళవారం తుర్కపల్లి మండలంలోని రామాపురం ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించి, విద్యార్థులకు వసతి సౌకర్యాలు, తదితర అంశాలను ప్రిన్స్‌పాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అంతకు ముందు మండలకేంద్రంలో ప్లాస్టిక్ వాడకం అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీలక్ష్మీబాయి, ఎంఈవో వి.మాలతి ఉన్నారు.

వరంగల్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి: బీకేఎస్

భువనగిరి టౌన్, అక్టోబరు 1: వరంగల్ డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) దక్షిణ క్షేత్ర సంఘటనా కార్యదర్శి రాము, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన బీకేఎస్ జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. అసైన్డ్ భూముల లబ్ధిదారులకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా బీకేఎస్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదునేని రవీందర్ పాల్గొన్నారు. అధ్యక్షుడిగా పోకల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా వంచ వీరారెడ్డి జంగిటి కైలాసం, కార్యదర్శిగా కాలం ఐలేష్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా తునికి నరేందర్, పిట్టల జయరాములు, కోశాధికారిగా వంగేటి అంజిరెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాము

అలరించిన 'అలలు లేని సముద్రం'

భువనగిరి టౌన్, అక్టోబరు 1: మహాత్మాగాంధీ జయంతి, ప్రముఖ విద్యావేత్త దరిపెల్లి అనంతరాములు స్మారకార్థం సోమవారం రాత్రి భువనగిరిలో నిర్వహించిన అలలు లేని సముద్రం నాటక ప్రదర్శన అందరినీ అలరించింది. జాతీయ రంగ స్థల నటుడు, అంతర్జాతీయ నాటక అవార్డు గ్రహిత టి.రాములు పర్యవేక్షణలో సామాజిక నేపథ్యంతో ప్రదర్శించిన నాటకంలో కళాకారుల నటనా చాతుర్యం, సంభాషణలు వీక్షకుల్లో ఆసక్తి కల్పించాయి. కనుమరుగవుతున్న నాటక ప్రదర్శనలకు పూర్వ వైభవం కల్పించే లక్ష్యంతోనే నాటక ప్రదర్శనలు ప్రతీ ఏటా నిర్వహిస్తున్నట్లు కృషి ఐటీఐ, సాయికృప కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. కళాకారులను ప్రముఖ రచయిత తిరునగరి శ్రీనివాస్ సన్మానించారు.

మూడు ఉద్యోగాలకు ఒకేసారి ఎంపిక

భూదాన్‌పోచంపల్లి, అక్టోబరు 1 : భూదాన్‌పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామానికి చెందిన బండి యమున డీఎస్సీ ఫలితాల్లో మూడు ఉద్యోగాలకు ఎంపికైంది. ఎస్‌జీటీ పోస్టుకు, స్కూల్ అసిస్టెంట్ టీచర్ పోస్టుకు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా మూడు ఉద్యోగాలకు ఆమె ఎంపికైనది. ఈ సందర్భంగా ఆమెను తండ్రి బండి మల్లేషతోపాటు కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచు బండి కృష్ణగౌడ్ ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు.



యమునను అభినందిస్తున్న ఇంద్రియాల మాజీ సర్పంచు బండి కృష్ణగౌడ్

విద్యుత్ తీగల బిగింపు పనులు ప్రారంభం

భువనగిరి టౌన్, అక్టోబరు 1 భువనగిరి పట్టణ ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన 120 విద్యుత్ టవర్లకు విద్యుత్తీగల బిగింపు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. పట్టణ ప్రధాన రహదారి విస్తరణకు మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మూడు సంవత్సరాల క్రితం వందఫీట్ల రహదారి విస్తరణ పనులు చేపట్టగా ఏడాది క్రితం వరకు డివైడర్, సీసీ రోడ్డు, మురికి, వరద నీటి కాల్వలు, పార్కింగ్ జోన్, గ్రీనరీ తదితర పనులను పూర్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పట ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చొరవ మేరకు రహదారి విస్తరణ పనుల్లో నూతనంగా పలు బస్తీల్లో హైటెన్షన్ వైర్ల తరలింపుతో పాటు పట్టణ రహదారి ఇరువైపులా టవర్ల ఏర్పాటు పనులను సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ప్రతిపాదించారు. ఈ మేరకు ఎన్నికల ముందే 120 టవర్ల ఏర్పాటు పూర్తయింది. కానీ విద్యుత్ తీగల బిగింపు పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ మేరకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మునిసిపల్, ఆర్ అండ్ బి, హెచ్ఎండీఏ, ట్రాన్స్‌కో అధికారులతో పలు దఫాలుగా నిర్వహించిన సమావేశాలతో మంగళవారం విద్యుత్ తీగల బిగింపు పనులు ప్రారంభమయ్యాయి.ఎనులు రెండు వారాల్లో పూర్తవుతాయని అధికారులు అంటున్నారు.



టవర్లకు తీగలను బిగిస్తున్న సిబ్బంది

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

రామన్నపేట, అక్టోబరు 1: ప్రతీ ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్, అడిషనల్ జడ్జి చందన అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో పరిసరాలను శుభ్రపరిచి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, బాధ్యతగా ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని కోరారు. వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉండడం ద్వారా దోమలు, విపరీతంగా పెరుగుతాయని, దోమలను నిర్మూలించడం ద్వారా డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.మజీద్, సీనియర్ అడ్వకేట్ ఉయ్యాల హనుమంతుగౌడ్, లింగయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, డేవిడ్, నకిరెకంటి మొగులయ్య, యాదసు యాదయ్య, దినేష్, నోముల స్వామి, అజీజ్, సుపరింటెండెంట్లు నారగోని గంగా భవాని, బాలగోని శివరాజు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



కోర్టు ఆవరణను శుభ్రపరుస్తున్న జడ్జి చందన, న్యాయవాదులు

కొనుగోలు కేంద్రానికి స్థలాన్ని కేటాయించాలి



ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

భూదాన్‌పోచంపల్లి, అక్టోబరు 1: భూదాన్‌పోచంపల్లి మునిసిపల్ పరిధిలోని అబ్దుల్‌నగర్ గ్రామ రెవెన్యూ రైతులు తమ వరి ధాన్యంను కొనుగోలు చేసేందుకు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్‌నగర్ రైతులు మాట్లాడుతూ తమ గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 450 ఎకరాల్లో వరి ధాన్యం సాగు చేశామని తెలిపారు. మార్కెట్‌కు సరిపడా స్థలం లేకపోవడంతో తమ ధాన్యం కొనుగోలుకు స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. రెవెన్యూ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్‌యాదవ్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, రైతులు మద్ది యాదిమల్లారెడ్డి, మద్ది నర్సిరెడ్డి, ఎం బుచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, సదానందరెడ్డి, సుదాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబరు 1: ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల నడుమ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి కోరారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో, పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహిస్తున్న దుర్గా దేవి నవరాత్రిఉత్సవాల నిర్వాహకులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ దుర్గాదేవి మండపాల వద్ద నిర్వాహకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఫైబర్‌తో కూడిన మండపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా దీపం వెలిగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అఖండ దీపం కోసం దీపం కింద బియ్యంతోపాటు, ఇనుప రేకుతో కూడిన అడ్డును పెట్టడం ద్వారా ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఎస్ఐ వంశీగౌడ్, ఎఎస్ఐ శంకర్‌నాయక్, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ భాస్కర్‌రెడ్డి

సంక్షిప్తంగా..

మోటకొండూరు : ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దాతల సహకరం అభినందనీయమని ఎస్ఐ పాండు అన్నారు. మండలంలోని చాడ జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దాతలు ఈరగాని శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి సహకరంతో 80 మంది విద్యార్థులకు టై, బెల్టు, స్కూల్ షూలను ఈరగాని లలితమ్మ చేతుల మిదుగా అందజేశారు.

అడ్డగూడూరు : మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన జూనియర్ లైన్‌మెన్‌గా పని చేస్తున్న షేక్ మోషన్ పాషా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. బీఆర్ఎస్ మండల నాయకులు బాధిత కుటుంబానికి రూ.17వేలు ఆర్థిర సాయం అందజేశారు.

భువనగిరి రూరల్: పాఠశాలకు ప్రతీ రోజు రెండు కిలో మీటర్లు నడుచుకుంటూ వస్తున్న ఐదుగురు విద్యార్థులకు ఐదు సైకిళ్లను మాజీ సర్పంచ్‌లు జంగయ్య, నానం పద్మకృష్ణ గౌడ్‌లు మంగళవారం బహూకరించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.మహదేవరెడ్డి ఇటీవల మండల విద్యాధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా 2002-2003 బ్యాచ్ పదో తరగతి పూర్వవిద్యార్థులు మంగళవారం ఆయకు సన్మానం చేశారు. టి.హరిబాబు. జి.శేఖర్, పి.శ్రీను, టి.సంతోష, పి.వరలక్ష్మీ, టి. రాజు, ఎం.డి. శానూరు, ఎం.సతీష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు అనుమతుల లింగయ్య మృతి చెందాడు. సీపీఎం నాయకులు ఆయన భౌతికాయంపై ఎర్ర జెండా కప్పి జోహర్లు అర్పించారు. మృతుని కుటుంబానికి స్థానిక వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

వలిగొండ: ప్రధాని మోదీ పేదల అభివృద్ధికి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో రెండో వార్డుల్లో ఇంటింటి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

వలిగొండ: శిశువులందరికీ షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణ తెలిపారు. మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆశా డే సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసిద్ధ్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

వలిగొండ: ఏఈవోల సమస్యలను పరిష్కరించాలని ఏఈవోల నాయకులు సాయి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో ఏఈవోలు నిరసన వ్యక్తం చేశారు. డిజిటల్ పంట సర్వే యాప్ విధుల నుండి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలోని వివిధ రకాల పంటలను డివిజన్ వ్యవసాయ సహాయక సంచాలకుడు వెంకటేశ్వరరావు పరిశీలించారు. పంటలు సాగుచేసిన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పావని, ఏఈఓలు సైదులు, శివకుమార్, నవీన్, స్వప్నికసోమప్ప, అనురాధ , రైతులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: ప్రపంచంలోనే భారతదేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనగొని దేవేందర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిల్లపల్లి, చిల్లాపురం గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు.

ఆలేరు రూరల్: గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలో రోజురోజుకు ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ఆరోపించారు. మండలంలోని శర్బణాపురంలో పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మోటకొండూరు, అక్టోబరు 1: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ శాంతిలాల్, ఇన్‌చార్జి ఎంఈవో కేతిరెడ్డి రఘురాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68వ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14, 17 బాలబాలికల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలను తహసీల్దార్ శాంతిలాల్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి, జిల్లాకు పథకం సాధించాలని కోరారు. ఎంపికైన అండర్ 14, 17 బాలబాలికల జట్లు ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నారాయణపేటలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి నాతి మల్లేశం, రాజగోపాల్, భాగ్యశ్రీ, ప్రభాకర్‌రెడ్డి, విశ్వరూపం, వినోద్ కుమార్, బాలజీ, రవీందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆటపాటల్లో రాణించాలి

యాదగిరిగుట్ట రూరల్: విద్యార్థులు విద్యతో పాటుగా ఆటపాటల్లో రాణించాలని ప్రిన్సిపాల్ మంజుల అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ తమ పిల్లలు చక్కగా చదువుకుని ఎంతో ఉన్నతస్థాయికి ఎదుగాలని ఎన్నో ఆశలు పెట్టుకుంటారని తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా విద్యార్థులు చదువులో పోటీపడుతూ ఇష్టంతో చదవాలని కోరారు.

పత్తి పంటలో తెగుళ్లపై జాగ్రత్తలు తీసుకోవాలి

భువనగిరి రూరల్, అక్టోబరు 1: పత్తి పంటలో గులాబి రంగు కాయతొలుచు పురుగు, తెగులు యజమాన్యంపై రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు బి.అనిల్‌కుమార్, కె.మమత అన్నారు. మంగళవారం భువనగిరి మండలంలోని పలు గ్రామాల్లో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పత్తి పంటలో గులాబీ రంగు కాయతొలచు పురుగు, కాయ కుల్లు సోకే అవకాశాలు ఉన్నందున యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పత్తిలో మెగ్నీషియం లోపం, పూత పిందె రాలటం వంటి సమస్యలకు సలహాలు, సూచనలు చేశారు. సమగ్ర పోషక యాజమాన్యం యొక్క ప్రాముఖ్యతను, పచ్చిరొట్ట పంటలను, భాస్వరాన్ని కలిగించే ఎరువులు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

రామన్నపేట, అక్టోబరు 1: రామన్నపేట కొమ్మాయిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో నెలకొల్పనున్న అదానీ గ్రూప్ అంబుజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన డీవైఎఫ్ఐ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ తరాలను, పర్యావరణాన్ని, పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే సిమెంట్ కాలుష్య పరిశ్రమను నెలకొల్పాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈనెల 23వ తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ముందుగా అదాని దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం డీవైఎఫ్ఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా శోనగొండ రామచంద్రం, మండల కార్యదర్శిగా మెట్ట శ్రవణ్‌కుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల నాయకులు నాగటి ఉపేందర్, అవనగంటి హరీష్, వేముల సైదులు, మునికుంట్ల లెనిన్, గుండాల ప్రసాద్, తాటిపాముల నవీన్, బొడిగె వెంకటేశం, శానగొండ రాము, పల్లె లింగస్వామి పాల్గొన్నారు.

రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి

ఆత్మకూరు(ఎం) అక్టోబరు 1: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తామన్న రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. అనంతనం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా రాచమల్ల సత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రచ్చ గోవర్ధన్, చెరుకు మల్లేశం, టి.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరులో స్టాంపుల కొరత

మోత్కూరు, అక్టోబరు 1: మోత్కూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏడాది కాలంగా స్టాప్ కొరత వెంటాతోంది. బ్యాంకుల్లో లాకర్ అగ్రిమెంట్లకు, రైతులు, ఇతరులు రుణాలు తీసుకోవడానికి వినియోగించే రూ.50, రూ.100, రూ.200 స్పెషల్ అడిసివ్ స్టాంపులను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రమే విక్రయిస్తారు. అయితే మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇవి దొరక్కపోవడంతో భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది. స్టాంపు విలువ రూ.50, రూ. 100 కాగా భువనగిరి వెళ్లి తెచ్చుకోవడానికి రూ.200 బస్సు చార్జీలు అవుతున్నాయని రైతులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి స్టాంపులు సరఫరా చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

బహద్దూర్‌పేటలో గొర్రెల అపహరణ

ఆలేరు రూరల్, అక్టోబరు 1: గుర్తుతెలియని వ్యక్తులు గొర్రెలను అపహరించుకువెళ్లిన సంఘటన ఆలేరు మునిసిపాలిటీ పరిధిలోని బహద్దూర్‌పేటలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ రజినీకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పూల శేఖర్ గ్రామ సమీపంలో ఉన్న తమ దొడ్డిలో ఉంచిన 20 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తుల ఎత్తుకెళ్లారు. ఉదయం దొడ్డి వద్దకు వెళ్లగా గొర్రెలు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదే గ్రామానికి చెందిన కూళ్ల సాయిలు దొడ్డిలో నుంచి 2 గొర్రెలను అపహరించుకెళ్లారు. దీంతో శేఖర్‌కు సుమారు రూ.1.50లక్షలకు పైగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ విషయమై ఇరువురు బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ రజినికర్ తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.